(ఏ పిటియఫ్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపాధ్యాయ మాజీ ఎడిటర్ కె.శేషు మే 12న ఆకస్మికంగా మృతి చెందారు. పదోతరగతి స్పాట్ వాల్యుయేషన్ జరిగే తీరుతెన్నులను కళ్లకు కట్టినట్టు చిత్రించే 'టిక్కు' సుల్తాన్ కథను వార్త దినపత్రిక ఆదివారం 1996 ఆగస్టు 11న ప్రచురించింది. శేషు స్మృత్యర్థం ఆ కథను ప్రచురిస్తున్నాం. సంపాదకవర్గం)

# 'టిక్కు' సుల్తాన్

**-కె.శేషు**

పదిహేను సంవత్సరాల నుండి టీచర్‌గా పనిచేస్తున్నాను. 10వ తరగతి పేపర్లు దిద్దడానికి నాకెప్పుడూ అవకాశం దొరకలేదు. ఇదే మొదటిసారి. స్పాట్ సెంటర్‌కు వెళ్ళాను. రిపోర్టు చేశాను. 'మధ్యాహ్నం దాకా ఆగండి పేపర్లు ఇస్తామన్నారు'. అంతదాకా ఏం చెయ్యాలి. స్పాట్‌కు వచ్చిన టీచర్లతో నాకు పరిచయం వున్నవారు చాలా కొద్దిమందే! వాళ్ళతోటి పలకరింపులు తప్ప పెద్దగా మాట్లాడే విషయాలు ఏవీ లేవు. కొద్దిసేపటికి పలకరింపులు అయిపోయాయి. ఏం చెయ్యాలో తోచడం లేదు. ఆ చెట్టుకింద కాసేపు, ఈ చెట్టు కింద కాసేపు గడుపుతున్నాను. ఇంతమందిలో వున్నా ఒంటరి వాడినవుతున్నాను. ఎందుకని? తెలియడం లేదు. రెండు నిముషాల్లోనే రెండు గంటలు గడిచిపోతే బాగుండుననిపించింది.

★★★★

పేపర్లు దిద్దడానికి ఆర్డర్స్ రానివాళ్ళు 'స్పాట్' దగ్గరికి వచ్చి దరఖాస్తు చేసుకుంటున్నారు.

'ఏ సబ్జెక్టులో ఖాళీలున్నాయి?' ఒకతని ప్రశ్న.

'మీరు ఏ సబ్జెక్ట్ చెబుతారు' మరొకతని ప్రశ్న.

'అన్నీ చెబ్తాను'.

'అన్నీ ఎట్లా చెబ్తారు సార్! మీ హెడ్‌మాస్టర్ మీరు ఏ సబ్జెక్ట్ చెబ్తున్నారని సర్టిఫికెట్ ఇచ్చారు?'

'సబ్జెక్ట్ రాయలేదు. సబ్జెక్ట్ దగ్గర ఖాళీ వదిలి కింద సంతకం చేసి స్టాంప్ వేసి ఇచ్చారు. ఏ సబ్జెక్టు ఖాళీగా వుంటే అదే రాసుకోమన్నారు'.

'అరే అలా ఎలా ఇచ్చారు?'

'నేను అలా రాసి ఇవ్వమన్నాను. తాటిచెట్ల కింద కూర్చోబెట్టి ఏం రాసివ్వమంటే అది రాసిస్తారు మా హెచ్.ఎమ్! ఉన్న ఆస్తి అంతా రాసివ్వమన్నా రాసిస్తారు'

'అలా రాసి ఇస్తే మాత్రం చెప్పని సబ్జెక్ట్ మీరు ఎలా దిద్దుతారు?'

'చెబ్తున్న వాళ్ళంతా తెగదిద్దుతున్నారు. నేను దిద్దలేకపోతానా? ఇంతకీ ఏ సబ్జెక్ట్ ఖాళీ వుంది?'

'ఏమో తెలియదు?'

'ఈ సంగతి మొదలే చెప్పక నా టైమంతా వృథా చేశావు కదయ్యా' చకచక మరొకరి దగ్గరికి వెళ్ళాడతను.

విస్తుపోయాను నేను.

★★★★

"నువ్వు స్పెషల్ అసిస్టెంట్‌వా?'

'కాదు! పేపర్లు దిద్దుతున్నాను.'

'నువ్వు పనిచేసేది యుపిఎస్‌లో కదా! 10వ తరగతి వాళ్ళ పేపరు ఎట్లా దిద్దుతావు?

'ఏముంది అక్కడ దిద్దడానికి 'కీ' చూసుకుంటూ టిక్కులు పెట్టడమే కదా! అందులో నేను దిద్దేది ఇంగ్లీషు సెకండ్ పేపరు. అంతా గ్రామరే! 'కీ' చూస్తూ వుండాలె, చెయ్యి జాడిస్తూ వుండాలి?'

'7వ తరగతి వరకూ మాత్రమే చెప్పే నీకు 10వ తరగతి పేపరు దిద్దమని ఆర్డర్ ఎట్లా వచ్చింది'

'ఏదో పైరవీ చేసుకున్న. నాకే కాదు ఇంకా చాలామందికి వచ్చింది. అయినా నీకెందుకయ్యా!'అంటూ వెళ్ళిపోయాడతను.

సంభ్రమాశ్చర్యాలతో నేను వెళ్ళి పోతున్న అతనిని కనిపించేంత వరకూ చూస్తూ నిలబడి పోయాను.

★★★★

'సత్యనారాయణరెడ్డి అంటే ఎవరండీ ఇక్కడ' అడుగుతున్నారు ఒకరు మరొకరిని.మాట కొంచెం 'యాస'గా వుంది. ఇక్కడతను కాదు.

'ఎవరూ?'

'అదేనండి. పరీక్షా విభాగంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తారు. నేనెప్పుడు వారిని చూడలేదు. చూపిస్తారాండి!'

'అదిగో. భుజం మీద టర్కీ టవల్ వేసుకుని గళ్ళ చొక్కా తొడుక్కొని అక్కడ టీ స్టాల్ దగ్గర కాఫీ తాగుతున్నారు చూడండి. వారే సత్యనారాయణరెడ్డిగారు. వెళ్ళండి'

'మా జిల్లా వాళ్ళ నెంబర్లు తీసుకొని వచ్చానండి. వారిని కలిస్తే పనవుతుందని చెప్పారండి.పని అవుతుంది కదండీ!'

'పనులవుతాయిగానీ కలిసిన వాళ్ళందరినీ ఇలా అడగకండి. అతను నువ్వు ఇద్దరూ లోపలికెళతారు'

'అందరికీ ఎందుకు చెబ్తానండి. మీరు మంచి వాళ్ళలాగా కనిపించారు. కాబట్టి చెబ్తున్నానండి'

'సరేలే! తొందరగా వెళ్ళు. ఆయన ఆఫీసులోకి వెళ్తే నీకు కలవడం కష్టం అవుతుంది.'

'వస్తానండి!'-చమటలు కక్కుకుంటూ టీ స్టాల్ వైపు పైరవీకార్ వెళ్ళాడు. పైరవీకార్‌వైపు, అతనికి మార్గదర్శకంగా నిలబడ్డ 'మంచివాడి'వైపు నా ఆలోచనలు. ఇటువంటి పైరవీకారులకు మార్గదర్శకంగా నిలబడటమే మంచితనమా? 'మంచితనాన్ని' నిర్వచించగలమా?

మంచితనం 'అనిర్వచనీయం'అవుతుందా! ఆలోచనలో పడ్డాను!

★★★★

టైం అయ్యింది సిఇలు పేపర్లు ఇస్తున్నారు. అందరూ చెట్ల కింది నుండి హాల్‌లోకి. సిఇ మాకు పేపర్లు ఇచ్చారు. దిద్దడం మొదలు పెట్టాను. 'పై నుండి ఒకటి, మధ్య నుండి ఒకటి, చివరిదొకటి మీ కట్టలో నుండి తీసి దిద్దినాకివ్వండి' సిఇ అడుగుతున్నారు నన్ను.



'మూడు పేపర్లు ఇవ్వడే ఇచ్చెయ్యమంటారా?' అడిగాను నేను.

ఇంత చిన్న విషయం తెలియదా అన్నట్లు విచిత్రంగా చూశారు సిఇ నా వైపు....

'ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడిస్తారు. తొందరగా ఇచ్చెయండి. నాకు లోకల్ ఫండ్‌లో పని వుంది వెళ్ళాలి'. మూడు పేపర్లు తీసిదిద్దడం మొదలపెట్టాను. మొదటి పేపరు, మధ్య పేపరు, చివరి పేపరును దిద్దిన తర్వాత సిఇ 'రివ్యూ' చేయమనడంలో ఒక లక్ష్యం వుంది. పేపరు సరిగ్గా దిద్దుతున్నారో లేదో చూడటానికి, అవసరమైన సూచనలు ఇవ్వడానికీ సిఇ దిద్దిన మొదటి పేపరు చూడాలి. ఇచ్చిన సూచనలు పాటిస్తున్నాడో లేదో చూడటానికి మధ్య పేపరు, చివరి వరకూ ఓపిక నిలిచిందా నిర్లక్ష్యంగా దిద్దుతున్నారేమో గమనించ డానికీ చివరి పేపరు సిఇ గమనించాలి. అన్ని పేపర్లు ఒకేసారి ఇవ్వమంటున్నారు సిఇ. ఎందుకూ అంటే తనకి ఎల్.ఎఫ్.లో పనివుందంటున్నారు. తనకు పని వుందని 'రివ్యూ'లక్ష్యాన్నే దెబ్బతీస్తున్నారు సిఇ. ఈ ఆలోచనలు నా పెన్నును కదలనివ్వడం లేదు. సిఇ ఒకటికి రెండుసార్లు అడుగుతున్నారు. ఎ, సి,బి,సి, డి,ఎ, బి, డి ఒప్పు...తప్పు...తప్పు...ఒప్పు పెన్నును వేగంగా కదిలిస్తున్నాను.

నా పక్కన వున్న వాళ్ళను గమనించాను. అక్కడొక వాక్యం ఇక్కడొక వాక్యం క్రింద గీత గీయడం, ప్రశ్న సంఖ్యను చూసి మార్కులు వేయడం...

'మీరు సమాధానాల్లోని కొన్ని వాక్యాల కింద గీతలు గీస్తున్నారు కదా! ఆ వాక్యాలు తప్పునా? రైటనా?'అడిగాన్నేను.

'అవి తప్పో...రైటో....నిదానంగా చదివితే తెలుస్తుంది. గీతలు గీయడం ఎందుకంటే మనం పేపరు చూశామనడానికి గుర్తు. ఆ వాక్యాలు తప్పుకావచ్చు. రైటు కావచ్చు. మీవి ఎన్ని పేపర్లు అయ్యాయి సార్!'అడిగాడు. నేనేం సమాధానం చెప్పలేదు. సిఇకి మూడు పేపర్లు ఇచ్చేశాను.

'సిఇగారు మీరు ఎల్ఎఫ్‌కు బండి మీదనే వెళ్తున్నారా? నేనూ వస్తాను'అంటూ నా పక్కనున్న ఎఇ తన పేపరును మరొకరికి ఇస్తూ లేచారు.

సిఇ అందరు ఎఇలనుద్దేశించి 'మీరు తొందరగా పేపర్లు దిద్దండి. మీకిచ్చిన కట్ట అయిపోగానే నేను మరొకటి ఇస్తాను. మీరు ఎంత తొందరగా దిద్దితే అన్ని పేపర్లు దిద్దగలగుతారు.మరొకమాట. ఇప్పుడు మీరు నిదానంగా దిద్ది, ఆ తర్వాత వాళ్ళకన్ని పేపర్లిచ్చారు. నాకింత

తక్కువ ఇచ్చారేమని గొడవ పడితే బాగుండదని మొదలే చెబ్తున్నాను...' అన్నాడు.

ఎఇల కలాల వేగాలు పెరిగాయి. ఎన్ని పేపర్లు దిద్దితే అన్ని రూపాయి ఇరవై పైసలు...మరొక మాటలోచెప్పాలంటే ఎంత మంది పిల్లలకు అన్యాయం చేస్తే అంత పారితోషికం....

'పేజీలు ఎక్కువగా రాసిన పిల్లల్ని తిట్టుకుంటూ ఎఇలు వేగంగా అతివేగంగా పేపర్లు దిద్దుతున్నారు. పేపర్లు దిద్దడంలో వెనుకబడితే నేను అసమర్థుడిని అనిపించుకుంటానో ఏమో! ఆలోచన నా కలం వేగాన్ని పెంచుతోంది. పేపరు చదువుతుంటే ఏదో తప్పు చేస్తున్నానేమో అనిపిస్తోంది. అందరూ నన్నే చూసి నవ్వుతున్నారేమో అనిపిస్తోంది. నేను కూడా అన్నింటినీ మరచి పేపరు దిద్దుతున్నాను. నా ఆలోచనలకు...ఆచరణకు ఘర్షణ.

★★★★

'మీ సిఇ లేరు. ఎక్కడికి వెళ్ళారు?' ఒక పెద్ద మనిషి ప్రశ్న. తలెత్తి చూశాను. ఈ మనిషిని ఎక్కడో చూసినట్లనిపించింది. టర్కీటవల్ గళ్ళచొక్క గుర్తొచ్చింది. సత్యనారాయణరెడ్డి. సిఇతో సత్యనారాయణరెడ్డికి ఏం పని.

ఎల్.ఎఫ్.కి వెళ్ళారని చెబ్తే బాగుంటుందో బాగుండదో అని ఆలోచిస్తున్నాను.

'కాఫీ తాగడానికి కిందకి వెళ్ళారు సార్. రాగానే మీరు వచ్చి వెళ్ళారని చెబ్తాను' నా పక్కనున్న అనుభవజ్ఞుడయిన ఎఇ అతివినయం ప్రదర్శిస్తూ అన్నారు.

'పని అయిపోయిన తర్వాత కలిసి ఏం లాభం' హడావిడిగా నేలమీద కాలు ఆనించకుండా 'టీ స్టాల్'వైపు పరుగులాంటి నడకతో సత్యనారాయణరెడ్డి వెళ్ళిపోయారు.

★★★★

నేను దిద్దిన పేపర్లలో నుండి ఒకటి తీసుకొని చూస్తున్నాడొక పెద్దమనిషి. అతనిని చూశాను. తెల్లగా పొడవుగా హుందాగా వున్నాడు. చూడగానే గౌరవించాలని అనిపిస్తుంది.

'నమస్తే సార్! మీరెవ్వరో నేను గుర్తించలేదు'అడిగాను నేను.

అతనిని అతను పరిచయం చేసుకున్నారు. ఎఇలు పేపర్లు ఎలా దిద్దుతున్నారు. సిఇలు సరైన సూచనలు ఇస్తున్నారో లేదో గమనించడానికి వచ్చిన 'పరిశీలకులట'వారు. డిఇఓ వారిని 'పరిశీలకులుగా' నియమించారట. నేను దిద్దిన పేపర్లను పరిశీలిస్తున్నారు.

'సిఇగారు బయటికి వెళ్ళారు సార్. మాకు రెండు గంటలకి 50 పేపర్లు ఇస్తే ఎట్లా దిద్దగలం సార్!' అడిగాను నేను.

'కష్టమే. అది సరేగాని సిఇ మీకు ఏమీ నెంబర్లు ఇవ్వలేదా!' అడిగారు పరిశీలకుడు. నాకు అర్థం కాలేదు. వివరించారు వారు.

'డిసిఓగారు మీ సిఇకి కొన్ని నెంబర్లు ఇచ్చారట. వారికి మార్కులు ఎట్లా పడుతున్నాయో చూసి రమ్మని డిసిఇఓగారు నన్ను పంపారు. నీకిచ్చిన కట్టలో వాళ్ళంతా ఫెయిల్ అవుతున్నట్టున్నారు' జేబులో నుండి కాగితం తీసి వాటి మీద నెంబర్లను, నా కట్టలో వున్న పేపర్లలో వెతుకుతున్నారు.

నేను ఆ పరిశీలకుడిని చూశాను. కుబుసం విడిచిన పాములాగా, నాజూకుగా వున్నా భయంకరంగా కనిపిస్తున్నాడు అతను. పేపర్లన్నీ చక చక చూస్తున్నాడు.

'నయమే! మీ కట్టలో నెంబర్లు ఎక్కువ లేవు. ఒక్క నెంబరే వుంది.' ఆ పేపరు తీసి ఇచ్చారు. 'ఈ పిల్లవాడికి పాస్ మార్కులు వేయండి' అంటూ సిఇ కుర్చీలో కూర్చున్నాడా పరిశీలకుడు.

'అంత స్ట్రిక్ట్‌గా దిద్దితే ఎట్లా! పిల్లల మీద మనకు ప్రేమ వుండాలి' హితబోధ చేస్తున్నాడా పరిశీలకుడు.

పిల్లవాడి పేపరు చూశాను. 50 మార్కులకు 8 మార్కులు వచ్చాయి. బిట్ పేపర్లో ముందో వెనకో రాసినవి తప్పితే ఆన్సర్ పేపరంతా ఖాళీ....

'ఏమీ రాయలేదు. మార్కులెట్లా వేయను?' అడిగాను.

'అన్నీ రాస్తే మార్కులెయ్యమని అడగడం ఎందుకు? రాయలేదు. కాబట్టే వేయమని అడుగుతున్నాను'.

'నాకు చేతకాదు.....' ఖచ్చితంగా అనేశాను నేను.

'అట్లా అంటే ఎట్ల?' పరిశీలకుడు అంటున్నాడు. సిఇ వచ్చాడు. ఇద్దరూ దూరం వెళ్ళి ఈ విషయాలే చర్చించుకుంటున్నారు.

'ఈ పేపరు వేరే అతనికి ఇవ్వకపోయారా? ఈ చాదస్తుడికి ఎందుకు ఇచ్చావ్!'

'నాకు మాత్రం ఏం తెలుసు ఇంత చాదస్తుడని'

'ఈ పేపరు తీసి వేరే ఎవరికైనా ఇచ్చి సరిచేయించు. ఈ నెంబరు 'పాస్ గ్యారంటీ' స్కూల్లో చదివే మండలాధ్యక్షుడి కొడుకుదట. వాళ్ళు కోరుకున్న చీఫ్ సూపరింటెండెంట్ పడలేదట. అందుకని పరీక్షలు బాగా స్ట్రిక్ట్‌గా అయ్యాయట. ఎట్లయినా ఈ అబ్బాయిని పాస్ చేయించమని ఆ స్కూల్ కరస్పాండెంట్ నిన్న హోటల్‌లో సిఓగారిని ఎంతో ప్రాదేయపడ్తూ అడిగారంట. సరే అన్నారట. ఎట్లయినా పాస్ చేయించమని సిఓగారు నాకు పదే పదే చెప్పారు. కరస్పాండెంట్ పైసలకు వెనకాడే మనిషి కాడట. గతంలో ఎన్నోసార్లు అన్నదానికంటే ఎక్కువనే ఇచ్చి వెళ్ళేడట....'

సత్యన్నారాయణరెడ్డి వచ్చాడు. విషయం తెలుసుకుని చాలా చికాకు పడ్డాడు.

'నీ కష్టం ఏమీ వృథాగా పోనియ్యంలెండి! ఎట్లయినా పాస్ అయ్యేటట్లు చూడండి...' కోపాన్ని దిగమింగుకుంటూ చనువుగా, గౌరవంగా మాట్లాడాలని ప్రయత్నిస్తూ సత్యన్నారాయణ రెడ్డి నాతో అన్నారు.

'8 మార్కులు రావడమే కష్టంగా వుంటే 17 మార్కులు ఎట్లా వస్తాయి సార్!' అడిగాన్నేను.

'17 కాదయ్యా 35 మార్కులు రావాలి. రెండవ పేపర్లో సున్నా వచ్చినా ఈ సబ్జెక్టులో ఇతను పాస్ కావాలంటే ఈ పేపర్లో 35 రావలసిందే!'

'తెల్ల కాగితం చేతికిచ్చి 35 మార్కులు రావాలంటే ఎట్లా సార్!' అడిగాన్నేను. ఏదో ఆలోచన తట్టినట్లుంది. సత్యన్నారాయణరెడ్డి వెళ్ళిపోయాడు. పోతూ పోతూ ఆ అబ్బాయి పేపరు తీసుకొని వెళ్ళాడు. నేను మళ్ళీ పేపర్ల ప్రపంచంలోకి...ఇచ్చిన పేపర్లు అయ్యాయి. మళ్ళీ పేపర్ల కట్టలు తెస్తానని సిఇ వెళ్ళారు. ఫ్యాన్ గిరగిరా తిరుగుతోంది. కొందరు బెంచీలు దగ్గరికి జరుపుకొని పడుకున్నారు. మరింత శక్తిని కూడగట్టుకొని, మరిన్ని పేపర్లు మరింత వేగంగా దిద్దాలని, మరికొందరు రకరకాల విషయాలపై మాట్లాడుకుంటున్నారు. బిడ్డ పెళ్ళి గురించో, కొడుకు చదువు గురించో, కడ్తున్న ఇంటి గురించో, పొలాల గురించో, అప్పుల గురించో నడుపుతున్న చిట్టీల గురించో, రాత్రి టీవీలో చూసిన సీరియల్ గురించో, హోటల్లో తిన్న తిండి గురించో.... ఎన్నో విషయాలను గురించి మాట్లాడుకుంటున్నారు. ఒక్క స్పాట్‌లో జరుగుతున్న అన్యాయాలను గురించి తప్ప...

ఆలోచిస్తున్నాను నేను. వీళ్ళెవ్వరికీ నెంబర్లు పోవడం లేదా? పైరవీ కారులు కోరినన్ని మార్కులు వేయడం బాధ్యతగా భావిస్తున్నారా? వీళ్ళెవ్వరికీ అభ్యంతరాలు లేవా? ఎందుకు వాటి గురించి చర్చించుకోవడం లేదు. అంతా రాజీపడ్డ వాళ్ళేనా? ఘర్షణపడుతున్న వాళ్ళెవరూ లేరా? వెతికాను నేను...కలుపు చేలో వరిమొక్కల కోసం...నిజాయితీగా పనిచేస్తారని నాకనిపించిన టీచర్‌ను ఈ విషయం అడిగాను.

'ఇట్లాంటివి ప్రతి సంవత్సరం జరుగుతూనే వుంటాయి. నా దగ్గరికి వచ్చిన పిల్లలకి మార్కులు అదనంగా వేయమని నన్నడగరు. నేను వెయ్యనని తెలుసు. వాళ్ళుఅడిగినన్ని మార్కులు వేసేవాళ్ళ దగ్గరికే వాళ్ళ పేపర్లు పోతాయి. మనలాంటి వాళ్ళ దగ్గరికి రాకుండా జాగ్రత్త పడతారు.'

'ఈ సంవత్సరం మీ విషయం తెలియక తెలియక మీకు పేపరు ఇచ్చి వుంటారు. వచ్చే సంవత్సరం మీకు ఇట్లాంటి పేపరు రాకుండా జాగ్రత్తపడతారు. లేదా అసలు మీకు డ్యూటీనే పడకుండా జాగ్రత్తపడతారు. పేపర్లు తప్పుగా దిద్దేవాళ్ళను 'బ్లాక్‌లిస్టు'లో పెట్టాలని ప్రభుత్వం అంటుంటే, నిజాయితీగా దిద్దేవాళ్ళను బ్లాక్‌లిస్టులో పెడుతున్నారు మన ఆఫీసువాళ్ళు. ఏం చేస్తాం'-

వెళ్ళిపోయారు.

సిఇ పేపర్లు తీసుకొని వచ్చారు పంపకాలు అయ్యాయి. ఎఇల పెన్నులు పేపర్ల మీద గీతలు గీస్తూనే వున్నాయి. సమాధానాలను బట్టికాక ప్రశ్న నెంబర్లను బట్టి మార్కుల్ని పెన్నులు కక్కుతూనే వున్నాయి.

నిజాయితీగా, పట్టుదలగా చదివి పరీక్ష రాసిన విద్యార్థులకు కూడా ఐదు మార్కులుంటే మూడున్నర, రెండు మార్కులుంటే ఒకటిన్నర, చేతివ్రాలు బాగున్న వాళ్ళ తలరాత బాగున్నట్టే పేపరు నిండా గీస్తున్న ఎర్రెర్రని గీతలు...లేత హృదయాల మీద కత్తితో గీస్తున్న గీట్లలాగా అనర్హులను అందలాలకెక్కిస్తున్నారు. అర్హులను అగాధాలలోకి విసిరి వేస్తున్నారు.

★★★★

సత్యన్నారాయణరెడ్డి మళ్ళీ వచ్చాడు. ఇంతకుముందు తీసుకొని పోయిన పేపరును మళ్ళీ తెచ్చినాకు ఇచ్చారు.

'సార్! ఈ పేపర్ వున్న కట్ట మొత్తం మీరే దిద్దారు కాబట్టి ఈ పేపర్ కూడా మీతోటే దిద్దిస్తున్నాం. వేరే వాళ్ళతోటి అయితే ఆయన దిద్దినది మేమెందుకు సరిచెయ్యాలని అంటే టీచర్లను ఒప్పించేది కష్టం. ఈ ఒక్క పేపరు దిద్దండి ఇక నుంచి ఇట్లాంటి పేపర్లు మీ దగ్గరకు రాకుండా చూస్తాం. వస్తే మీకు కష్టమే! మాకు కష్టమే!' అంటూ ఆ పేపరు మళ్ళీ ఇచ్చారు సత్యనారాయణరెడ్డి. మళ్ళీ చూసేదే ముంటుందా? అని అనుకుంటూ చూశా. ఇంతకు ముందు ఖాళీగా ఉన్న పేపరు అంతా సమాధానాల్తో నిండివుంది. బిట్టు పేపరు కూడా...కళ్లు నులుముకొని మళ్ళీ చూశా.

కుబుసం విడిచిన పాములాంటి పరిశీలకుడు. టర్కీ టవల్ గళ్ళచొక్క సత్యన్నారాయణరెడ్డి చూపులు మందంగా, శరీరం భారంగా కొండచిలువలాంటి సిఓ, రాబందుల రెక్కల చప్పుడు చేస్తూ డిసిఓ అందరూ పల్లకిమోసే బోయీలు. పల్లకిలో పదవుల భుజకీర్తులు తగిలించుకున్న రాజకీయ గుండాలు. ఏమీ చెయ్యలేని అసహాయుడిని. సైకిల్ చక్రంలో ఒక పుల్లని. చైన్‌లో ఒక లింక్‌ను. చక్రం తిరిగే వైపుకాక... చైన్ తిరిగే వైపు కాక మరొక వైపు తిరగగలనా...?

పేపరును సరిచేయడం నాకు ఇష్టం లేదు. కానీ తప్పడం లేదు. ఓడిపోతున్నాను. పేపరు నిండా సరైన సమాధానాలు రాసింది ఎవరైతేనేం. మార్కులు మాత్రం మండలాధ్యక్షుడి కొడుకికి.

50కి 45 మార్కులు. కాకికి నెమిలి ఈకలు కడుతున్నాను.

నా వేలితో నాకన్ను పొడుచుకుంటున్నట నిపిస్తోంది. నేను పేపర్లు దిద్దిన మొదటిరోజు అది. చివరిరోజు కూడా అదే అయ్యింది.

★★★★

24వ తేదీన దినపత్రికల నిండా పదవ తరగతి పరీక్షా ఫలితాలు.....

పేపర్లు అందుకోవడానికి చిట్టిచిట్టి పాదాలు పరిగెత్తాయి వేగంగా...పేపర్లు చేతికందగానే లేత హృదయాల స్పందన వేగం...ధమనుల్లో ప్రవహించే రక్తప్రవాహం మరింతవేగం. పేపర్లలోని నెంబర్ల వెంట పరిగెత్తే చిన్నారి చూపులు మరీ మరీ వేగం.

అనుకున్నట్టుగా ర్యాంక్ రానందుకు కొందరిలో...

అనుకున్నట్టుగా క్లాస్ రానందుకు మరికొందరిలో....

అనుకున్నట్టుగా పాస్ కానందుకు ఎంతో మందిలో....

కళ్ళు కన్నీళ్ళను కారుస్తున్నాయి! తల్లిని కోల్పోయిన పిల్ల మేక బెదురు చూపులు ఎన్నివేల కళ్ళల్లోనో....

ఎన్నివేల చిట్టిచిట్టి పాదాల కింద నేల కరిగిపోతున్నదో....

కన్నీటి కళ్ళకు పేపర్లో ఏముందో అస్పష్టత...భవిష్యత్ అస్పష్టత.

పిల్లలు ఎందుకు పరీక్ష తప్పారో ఊహ కందని తల్లిదండ్రులు పిల్లల్ని తిట్టినా, కొట్టినా, గొంతు పెగలని పిల్లల ఘనీభవించిన కన్నీళ్ళు ప్రశ్నిస్తున్నది ఒక్కటే! 'సోక్రటీస్‌కు విషాన్ని ఇస్తున్నది ఎవ్వరని.'

★★★★

మార్కులు సరిగ్గా రాలేదని భావిస్తే మీరు రీ కౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోండి.....పిలుస్తోంది బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కార్యాలయం. 'దాహంగా వుంటే రండి.... నీరు తాగండి...దాహం తీర్చుకోండి...'అని పిలుస్తున్న ఎండమావి పిలుపు అది.

'పేపరు సరిగ్గా దిద్దనట్లయితే వారి మీద క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం....' నిర్భయంగా ధైర్యంగా నమ్మకంతో ముందుకు రండి' కార్యాలయం పిలుస్తోంది.

మనిషిలాగా నవ్వుతూ దగ్గరికి పోగానే తినేసే 'హైనా' లాంటి జంతువులున్న అరణ్యం ఆ కార్యాలయం.

'అవును-దూడను రెండింటినీ తినేద్దామని పులి లాగ ఎదురుచూస్తున్న కార్యాలయం అది.

తప్పిపోయిన పిల్లల ఆశల జాడలను వెదుక్కుంటూ వేలాది మంది తల్లిదండ్రులు ఆ కార్యాలయం చుట్టూ....తిండినీ, నిద్రనీ మానుకొని తండ్రికోసం తండ్రి తెచ్చే కబురుకోసం వీధి గుమ్మాలకువ్రేలాడుతున్న వేలాది పిల్లల శబరి కళ్ళు....

★★★★

ఇదీ జూన్ నెల కథ. ఈ సంవత్సరం జూన్‌లోనే కాదు గతంలో జరిగింది. ఇప్పుడు జరిగింది ఇక ముందూ జరుగుతుంది. పేపర్లు దిద్దే దగ్గర 'టిక్కు సుల్తానుల'రాజ్యం వున్నంతకాలం ఇలా జరుగుతూనే వుంటుంది.......జరుగుతూనే వుంటుంది...జరుగుతూనే వుంటుంది. ✪

## నల్గొండజిల్లాశాఖ ప్రధానకార్యదర్శి కె.శేషు మృతి



నల్గొండజిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి కె.శేషు 12.5.97న నల్గొండలో ఆకస్మికంగా మృతి చెందారు. 13.5.97న మిర్యాలగూడలో అంత్య క్రియలు జరిగిన అనంతరం శాలివాహన జూనియర్ కాలేజీలో సంతాప సభ జరిగింది. సంతాపసభకు జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ కె.చంద్రమోహన్ అధ్యక్షత వహించారు. సంతాపసభలో ఏపిటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్.పరమేశ్వరరావు, మాజీ అధ్యక్షులు శ్రీ ఆర్.రవీంద్రరెడ్డి, మాజీ కార్యదర్శి శ్రీ ఎం.గంగాధర్, ఉపాధ్యాయ పత్రిక ఎడిటర్ శ్రీ ఎన్.వి.రాఘవయ్య శేషు ఆప్తమిత్రుడు శ్రీ పి.సుదర్శన్, జిల్లా తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ సోమయ్య యితర జిల్లాల బాధ్యులు జిల్లాలోని అనేకమంది ఉపాధ్యాయులు, మండలశాఖల బాధ్యులు, మిత్రులు పాల్గొని నివాళులర్పించారు. ప్రధాన వక్తగా ఎ.ఐ.ఎల్.ఆర్.సి. జాతీయ కార్యదర్శి డా॥ వి.వి.పాల్గొన్నారు. శేషు ఉపాధ్యాయ ఉద్యమ కార్యకర్తేగాక మంచికవి, రచయిత. అంతకుమించి ప్రజా ఉద్యమ పక్షపాతి. లౌకిక ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో మతోన్మాద గూండాల హత్యాప్రయత్నంకు గురైనప్పటికి మొక్కవోని ధైర్యంతో తన పథంలో ముందుకు సాగాడు. అస్తమరోగం పీడిస్తున్నా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశాడు. శేషు ఉపాధ్యాయ ఉద్యమానికి చేసిన సేవలను వక్తలు ప్రశంసించారు. శేషు మరణంపట్ల తీవ్ర సంతాపం తెల్పి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించటమైనది. శేషుకు భార్య, యిద్దరు కుమార్తెలు ఉన్నారు.



### విరాళం

విజయనగరం జిల్లా గరుగుబిల్లి మండలం,పిట్టలమిట్ట, ఉపాధ్యాయుడు శ్రీ యల్.సూర్యం కుమారుడు రవికుమార్ - రత్నకుమారి వివాహ సందర్భంగా ఉపాధ్యాయకు విరాళం రు.216

For English Medium schools
4 Units and Qly. + Hly. + Anl.
(According to State Syllabus)
Join Vidya Darsani Annual Exam. System
3rd Class (T-E-M-ES1-ES2 Subjects) Rs.18-00
4th Class (T-E-M-ES1-ES2 Subjects) Rs.19-00
5th Class (T-E-M-ES1-ES2 Subjects) Rs.20-00
For full details contact : ✆ 325086
Vidya Darsani
16/156, Madhwapathivari Street
NELLORE - 524 001.

# 97 జులై 11నుండి 13 వరకు విజయవాడలో జరుగనున్న ఏ.పి.టీచర్స్ ఫెడరేషన్, ఉపాధ్యాయ స్వర్ణోత్సవ సభల విరాళాలు

## కడపజిల్లా

### చాపాడు మండలం

| 'సర్వశ్రీ' | రు. |
|---|---|
| బి.జయరామిరెడ్డి | 116 |
| యన్.శ్యామల | 116 |
| పి.దేవశిఖామణి | 116 |
| యస్.పెంచలయ్య | 116 |
| యం.పద్మావతమ్మ | 116 |
| యం.తిమ్మన్న | 116 |
| వై.నాగసుబ్బారెడ్డి | 116 |
| డి.సుబ్బరాయుడు | 116 |
| బి.మేరి | 116 |
| కె.రామకృష్ణారావు | 116 |
| వి.యల్.నీరజ | 116 |
| ఇ.సుధాకరరెడ్డి | 116 |
| సి.దేవసహాయం | 116 |
| టి.వెంకటేశ్వరరెడ్డి | 116 |
| బి.కిషోర్ | 116 |
| ఓ.లక్ష్మణస్వామిరెడ్డి | 116 |
| ఆర్.వెంకటరమణ | 116 |
| కె.సి.ఐజయ్యపాల్ | 116 |
| వై.యస్.ఎలిజబెత్‌రాణి | 116 |
| వి.ఓబులరెడ్డి | 100 |
| బి.బాలోబులరెడ్డి | 100 |
| బి.దేవరాజు | 100 |
| యం.దేవానందం | 100 |
| బి.సుబ్బరాయుడు | 58 |
| కె.మస్తానయ్య | 58 |
| యం.సుబ్బన్న | 58 |
| యన్.ఏసురత్నం | 58 |
| బి.సుబ్బయ్య | 58 |
| యన్.యం.వి.జ్ఞానసుందరమ్మ | 58 |
| ఎ.వి.అమలకుమారి | 58 |
| బి.భాస్కర్ | 58 |
| బి.రామిరెడ్డి | 58 |
| ఎస్.శామ్యూల్ | 58 |
| కె.ఏసురత్నం | 58 |
| జి.బాలతిమ్మయ్య | 58 |
| ఎ.నాగభూషన్న | 58 |
| కె.వెంకటేశ్వర్లు | 58 |
| ఎస్.ఎన్.సునీతాదేవి | 58 |
| సి.పెంచలప్ప | 58 |
| పి.రషీద్‌ఖాన్ | 58 |
| ఎ.సుబ్బన్న | 58 |
| ఎన్.శ్యాంతమ్మ | 58 |
| బి.నాగమల్లేశ్వరి | 58 |
| ఎస్.సి.ఇమాంభీ | 58 |
| సి.ఎస్.జయప్రద | 58 |
| ఎ.దస్తగిరి | 58 |
| ఎమ్.మురళిమోహన్ | 58 |
| సి.పీరన్న | 58 |
| టి.సురేష్ | 58 |
| పి.వసుందరాదేవి | 58 |
| వై.అశోక్‌కుమార్ | 58 |
| డి.శకుంతలారాణి | 58 |
| పి.రాజ్యలక్ష్మి | 58 |
| బి.సుబ్బరాయుడు | 58 |
| కె.యల్.వి.రమణయ్య | 58 |
| ఎం.సి.మునెయ్య | 58 |
| ఎం.ఎల్.కాంతమ్మ | 58 |
| జి.జ్యోతమ్మ | 58 |
| టి.ఆర్.వి.జ్యోత్స్న | 58 |
| ఎం.గౌస్‌మొహిద్దీన్ | 58 |
| జి.వి.రమణ | 58 |
| ఎస్.మురళీదర్ | 58 |
| కె.వసంతరావు | 58 |
| బి.పద్మనాభరాజు | 58 |
| ఎం.సన్మార్గుడు | 58 |
| ఎం.అమీర్‌భాషా | 58 |
| ఎస్.అబ్దుల్‌అలీమ్ | 58 |
| సయ్యద్‌నూర్ | 58 |
| టి.వి.రమణయ్య | 50 |
| డి. బాలిరెడ్డి | 50 |
| వై.రాఘవయ్య | 50 |
| జి.వరలక్ష్మి | 50 |
| సి.రాజమ్మ | 50 |
| డి.లింగారెడ్డి | 50 |
| డి.విజయమ్మ | 50 |
| ఎన్.రామలక్ష్మమ్మ | 50 |
| ఎ.గ్రేస్‌ప్రమీల | 50 |
| ఎం.వి.సుబ్బారెడ్డి | 50 |
| ఎస్.బయ్యపురెడ్డి | 50 |
| వి.సూరారెడ్డి | 50 |
| టి.కరీముల్లా | 50 |
| ఎ.వి.సుబ్బారెడ్డి | 50 |
| ఎ.సుబ్బారాయుడు | 50 |
| కె.వెంకటరమణ | 50 |
| ఎ.వి.సుబ్బారావ్ | 50 |
| ఎం.సురేష్ | 50 |
| జి.పురుషోత్తం | 50 |
| బి.సత్యసులోచన | 50 |
| డి.దస్తగిరి | 50 |
| ఎన్.ఎం.మురళిమోహన్ | 50 |
| కె.భాగ్యమ్మ | 50 |
| బి.వి.రమణయ్య | 50 |
| వి.మురళికృష్ణ | 50 |
| వి.రాజమ్మ | 50 |
| ఆర్.లక్ష్మీదేవి | 50 |
| ఎస్.హైమావతి | 50 |
| బి.లక్ష్మీదేవి | 50 |
| ఇ.ప్రభావతి | 50 |
| డి.రామలక్ష్మమ్మ | 50 |
| సిహెచ్.చంద్రావతి | 50 |
| ఎ.వి.ఆర్.భానుమతి | 50 |
| ఎన్.నాగయ్య | 50 |
| వి.నాగేశ్వరి | 50 |
| సి.మాధవి | 50 |
| ఎ.ఎల్.ఎన్.ప్రసాద్ | 50 |
| కె.ప్రసన్న | 50 |
| పి.ఎం.ఆర్.కళావతి | 50 |
| డి.రమాబాయ్ | 50 |
| పి.నరసింహులు | 50 |
| ఎస్.విజయలక్ష్మి | 50 |
| జి.పుల్లన్న | 50 |
| ఎం.సి.రహంతు | 50 |
| టి.నాగజ్యోతి | 50 |
| బి.వీరారెడ్డి | 50 |
| బి.లలితకుమారి | 50 |

### రాజుపాలెం మండలం

| | |
|---|---|
| వై.లక్ష్మిరెడ్డి | 216 |
| మాధవమధుసూదన్ | 58 |
| సి.సూర్యనారాయణ | 50 |
| ఎ.బాలయ్య | 50 |
| టి.వెంకటరెడ్డి | 50 |
| ఎస్.గురప్ప | 60 |
| బి.శ్రీనివాసరెడ్డి | 60 |
| యు.శివకుమార్ | 116 |
| వి.సూర్యనారాయణ | 116 |
| ఎం.సి.గుర్విరెడ్డి | 116 |
| జె.ఐజాక్ | 116 |
| జి.వి.నరసింహులు | 116 |
| వై.నారాయణరెడ్డి | 100 |
| బి.శివకుమార్ | 216 |
| బి.శ్రీనివాసరెడ్డి | 116 |
| ఎం.వెంకటరెడ్డి | 116 |
| టి.వరదారెడ్డి | 116 |
| సి.చంద్రాయుడు | 60 |
| సి.రామచంద్రారెడ్డి | 60 |
| ఆర్.జయరామిరెడ్డి | 60 |
| సి.ఆర్.నాగసురేష్ | 60 |
| కె.రోశిరెడ్డి | 60 |
| బి.సిద్దయ్య | 50 |
| ఎస్.పుల్లారెడ్డి | 50 |
| ఎన్.సుబ్బరాయుడు | 50 |
| వి.డి.షేక్షావళి | 50 |
| టి.గౌసుమొహిద్దీన్ | 50 |
| దేవి.సత్యనారాయణ | 60 |
| ఎస్.రామిరెడ్డి | 50 |
| ఎం.నారాయణ | 50 |
| టి.వి.రామరాజు | 50 |
| పి.లక్ష్మినారాయణ | 50 |
| వెంకటరామిరెడ్డి | 50 |
| జి.చంద్రశేఖరరెడ్డి | 60 |

### వీరపు నాయుడుపల్లి మండలం

| | |
|---|---|
| ఎస్.నారాయణరెడ్డి | 116 |
| కె.రామాంజనేయులు | 58 |
| జి.అరుణ్‌బాబూరావు | 58 |
| జి.ఎన్.సుబ్రమణ్యం | 58 |
| కె.నాగేశ్వరరెడ్డి | 50 |
| కె.సంజమ్మ | 116 |
| జి.సుబ్బరాయుడు | 58 |
| వై.వై.కొండ్రాయుడు | 58 |
| వి.పురుషోత్తంచంద్ర | 60 |
| ఎస్.జోగిరెడ్డి | 58 |
| కె.నిర్మలాదేవి | 58 |
| బి.వి.లీలావతమ్మ | 116 |
| ఎం.వెంకటసుబ్బయ్య | 58 |
| సి.వెంకట్రామయ్య | 116 |
| సి.శ్రీనివాసులు | 58 |
| ఎన్.ఎస్.సంగిరెడ్డి | 50 |
| ఎం.సి.హనుమంతయ్య | 50 |
| టి.విశ్వనాథరెడ్డి | 116 |
| కె.సి.ఆంజనేయులు | 116 |
| ఎం.వెంకటసుబ్బన్న | 116 |
| డి.సి.కొండారెడ్డి | 58 |
| ఎస్.షాన్‌వాజ్‌బేగం | 58 |
| బి.మల్లేశ్వరుడు | 58 |
| డి.వి.సి.కళావతి | 58 |
| ఎం.నరసింహారెడ్డి | 116 |
| పి.సి.శివశంకరయ్య | 58 |
| కె. చెన్నమ్మ | 58 |
| ఎం.పి.నాగమణి | 58 |
| బి. శ్రీరాములు రెడ్డి | 58 |
| ఎం. శివకుమారి | 50 |
| కె.వి.రమణ | 116 |
| ఎల్. సోమేశ్వరమ్మ | 50 |
| ఓ.రఘునాధరెడ్డి | 58 |
| సి.జయరామి రెడ్డి | 116 |
| సి.వీరారెడ్డి | 58 |
| ఎ.అమరావతి | 58 |
| సి.జయలక్ష్మమ్మ | 58 |
| ఎన్.వీరరాఘవులు | 58 |
| ఎస్.పుల్లన్న | 116 |
| డి.శివశంకర్ రెడ్డి | 58 |
| సి.మాధవీలత | 50 |
| బి.వి.శివారెడ్డి | 116 |
| వి. సుబ్బమ్మ | 116 |
| ఎం. వెంకటనాయక్ | 58 |
| ఎన్.పి.సంగిరెడ్డి | 116 |
| వి. గంగులయ్య | 58 |
| బి.శ్రీనివాసరెడ్డి | 116 |
| జి.ఓబులమ్మ | 58 |
| ఆర్.రామాంజనేయమ్మ | 58 |
| కె.వెంకటలక్ష్మమ్మ | 58 |
| పి.పుల్లారెడ్డి | 116 |
| ఎస్.శ్రీనాధుడు | 58 |
| కె.తేరేజమ్మ | 58 |
| ఎం.వి.కృష్ణయ్య | 58 |